# వ్యక్తి స్వేచ్ఛ, ప్రాణ రక్షణ@ప్రకరణ-21

**రాజ్యాంగంలో ప్రకరణ 19 నుంచి 22 వరకు ఉన్న హక్కులను వివిధ స్వేచ్ఛల రూపంలో పొందుపరిచారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛలు చాలా విలువైనవి. కానీ ఈ స్వేచ్ఛల పైన కూడా హేతుబద్ధమైన పరిమితులు విధించవచ్చు. ఆ వివరాలేంటో తెలుసుకుందాం.**



గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

**ప్రకరణలు 19-22 వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు**

- అధికరణం 19లో కింద పేర్కొన్న వ్యక్తిగత స్వేచ్ఛలు ఉన్నాయి.

1. **ప్రకరణ 19(1):** ఎ. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ, అభిప్రాయ ప్రకటన
బి. శాంతియుతంగా, నిరాయుధంగా సమావేశాలు నిర్వహించుకోవడం
సి. సంస్థలను, సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, సహకార సంఘాలను ఏర్పరచుకొని నిర్వహించుకోవడం
డి. దేశవ్యాప్త సంచార స్వేచ్ఛ
ఇ. దేశవ్యాప్త స్థిర నివాస స్వేచ్ఛ
ఎఫ్. ఆస్తిని సముపార్జించుకునే స్వేచ్ఛ (ఈ క్లాజును 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.)
జి. వృత్తి, వ్యాపార, వాణిజ్య స్వేచ్ఛలు

**ప్రత్యేక వివరణ**

- పైన పేర్కొన్న స్వేచ్ఛలు ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఉంటాయి. పౌరులకు, విదేశీయులకు, కంపెనీలకు, కార్పొరేషన్లకు వర్తిస్తాయి.
- ప్రకరణ 19 (1) (ఎ)లో పేర్కొన్న వాక్ స్వాతంత్ర్యం భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి చాలా విస్తృతంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానాలు చేసింది.
- పౌరుడు తన భావాలతో పాటు ఇతరుల భావాలను కూడా వ్యక్తీకరించవచ్చని.. ఇది పత్రికా స్వేచ్ఛ ద్వారా సాధ్యమవుతుంది కాబట్టి 'పత్రికా స్వేచ్ఛ' అనేది భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్గతంగా ఉంటుందని పేర్కొంది.
- కింద పేర్కొన్న స్వేచ్ఛలు కూడా భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలో అంతర్గతంగా ఉంటాయని వ్యాఖ్యానించింది.
- పత్రికా స్వేచ్ఛ
- వాణిజ్య ప్రకటన స్వేచ్ఛ
- రహస్యాలను కాపాడుకునే స్వేచ్ఛ
- ప్రసారాల స్వేచ్ఛ
- బంద్‌కు వ్యతిరేకమైన స్వేచ్ఛ
- సమాచార స్వేచ్ఛ
- మౌనాన్ని పాటించే స్వేచ్ఛ
- నిరసనను వ్యక్తం చేసే స్వేచ్ఛ
- ఇంటర్నెట్ వినియోగం కూడా ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని షహిమా షరీన్ VS స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు 2019లో తీర్పు చెప్పింది.

**గమనిక:** 'ఇంటర్‌నెట్ యాక్సిస్'ను బేసిక్ హ్యూమన్ రైట్‌గా కేరళ ప్రభుత్వం 2017లో ప్రకటించింది.

**మినహాయింపులు**

- పై స్వేచ్ఛలపై హేతుబద్ధమైన పరిమితులను నిర్మించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. కింది కారణాలపై పరిమితులు విధించవచ్చు.
- భారత సార్వభౌమాధికారం, సమగ్రత
- దేశ రక్షణ, విదేశాలతో స్నేహ సంబంధాలు
- ప్రజాశాంతి, సభ్యత, మర్యాద, నీతి, కోర్టు ధిక్కారం
- పరువు నష్టం, నేర ప్రేరేపణ మొదలగు ప్రాతిపదికలపై హేతుబద్ధమైన పరిమితులు విధించవచ్చు.
- ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 124 (శాంతి భద్రతలు) 499, 500 (పరువు నష్టం), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 (నిషేధ ఆజ్ఞలు) ప్రకారం పరిమితులు విధించవచ్చు.
- పై పరిమితులు పార్లమెంటు, శాసనసభ చర్చలకు వర్తించవు. సభాధ్యక్షుల రూలింగ్ మేరకు సభ్యులు తమ భావాలను వ్యక్తీకరించవచ్చు.

**గమనిక:** ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 124(ఎ)లో ప్రస్తావించిన రాజద్రోహం అనే కారణంగా పౌరుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై పరిమితులు విధించడానికి వీలు లేదు. ఎందుకంటే ఈ పదాన్ని రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. ఇటీవల హెచ్.కె.దువా VS స్టేట్ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్ 2021 కేసులో తీర్పు చెప్పింది.

**19 (1)(b) సమావేశ స్వేచ్ఛ**

- పౌరులు శాంతి భద్రతలకు భంగం కలిగించని రీతిలో ఆయుధాలు లేకుండా, శాంతియుతంగా సమావేశం కావడానికి స్వేచ్ఛ ఉంది. అయితే సిక్కు మతస్థులు తమ మత చిహ్నమైన చిన్న కత్తిని (కృపాణాన్ని) ధరించి శాంతియుతంగా సమావేశం కావచ్చు.
- స్వేచ్ఛపై కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. దేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా సమావేశాలు ఉంటే వాటిని నిషేధించవచ్చు. ఉదా: క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 144 ప్రకారం నిషేధాజ్ఞను కర్ఫ్యూ నిబంధనలను అమలు చేయవచ్చు.

**19 (1)(c): సంఘాలు, సంస్థలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ**

- పౌరుడు స్వచ్ఛందంగా తమకు నచ్చిన సంఘాలు, సంస్థలు స్థాపించుకుని కార్యకలాపాలు కొనసాగించవచ్చు. అయితే కొన్ని నైతిక విరుద్ధమైన, సమాజ హితానికి వ్యతిరేకమైన సంస్థలను, దేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు, శాంతిభద్రతలకు భంగం కలిగించే సంస్థలను, సంఘాలను అనుమతించరు.

**గమనిక:** 2012లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా సహకార సంఘాలను ఏర్పర్చుకుని నిర్వహించుకునే స్వేచ్ఛను ఆర్టికల్ 19(1)(c)లో చేర్చారు.

**19 (1) (d): సంచార స్వేచ్ఛ**

- పౌరుడు దేశమంతటా తమ ఇష్ట ప్రకారం సంచరించడానికి స్వేచ్ఛ ఉంటుంది. తద్వారా వారికి విశాల భావజాలం పెంపొందడమేకాక వైవిధ్యాన్ని అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.
- అయితే ఈ సంచార స్వేచ్ఛపై కొన్ని ఆంక్షలు విధించవచ్చు. సామాన్య ప్రజల సంక్షేమం, షెడ్యూల్డు తెగల ప్రయోజనాలు, శాంతి భద్రతల దృష్ట్యా జన సంచారాన్ని నిషేధించవచ్చు.
- సంచార సమయంలో పౌరులు కొన్ని నియమ నిబంధనలు పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చు. ఉదా: వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, అంటు వ్యాధులు రాకుండా వ్యాక్సిన్లు వేసుకోవడం మొదలైన సహేతుకమైన నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవచ్చు.

**19(1)(e): నివాసం ఏర్పరచుకుని స్థిరపడటానికి స్వేచ్ఛ**

- పౌరులు భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా నివాసం ఏర్పరచుకుని స్థిర పడటానికి స్వేచ్ఛ ఉంది.
- అయితే ఈ హక్కుపై ప్రజా సంక్షేమం, షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా హేతుబద్ధమైన పరిమితులు విధించవచ్చు.
- జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో మాత్రం, ఆ రాష్ట్ర రాజ్యాంగ నిబంధనల మేరకు, స్థిరపడే హక్కు రాష్ట్రేతరులకు ఉండదు.

**19 (1) (f):** వృత్తి వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ

- భారత పౌరులు తమకు ఇష్టమైన వృత్తిని, వ్యాపార వాణిజ్యాలను చేసుకోవడానికి స్వేచ్ఛ ఉంది. అయితే ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం హేతుబద్ధమైన ఆంక్షలు విధించవచ్చు. ఉదా: కొన్ని కులవృత్తులైన జోగిని, దేవదాసి, వేశ్యా వృత్తిని పూర్తిగా నిషేధించారు.
- అలాగే కొన్ని వృత్తులు చేపట్టాలంటే ప్రభుత్వ అనుమతులతో పాటు కొన్ని అర్హతలు, షరతులు పాటించాలి. ఉదా: వైద్య వృత్తి, న్యాయవాద వృత్తి, ఔషధాలను విక్రయించే వారికి ప్రత్యేక అర్హతలతో పాటు ప్రభుత్వ అనుమతి కూడా ఉండాలి.

**గమనిక:** హెక్లర్స్ వీటో : భావ వ్యక్తీకరణ వల్ల ప్రజా శాంతికి, భద్రతకు భంగం కలుగుతుందని భావించినప్పుడు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను నియంత్రించడానికి ఉపయోగించే పద్ధతులను హెక్లర్స్ వీటో అంటారు.

- **ప్రకరణ 20:** నేరం, శిక్ష నుంచి రక్షణ పొందే హక్కు
- ఈ నిబంధన ప్రకారం వ్యక్తులకు నేరం, శిక్ష నుంచి రక్షణ పొందేందుకు కొన్ని అంశాలు పొందుపరిచారు.
- 20(1)- ఏ వ్యక్తినీ తప్పు చేయనిదే శిక్షించరాదు. ఒక వ్యక్తి చేసిన పని అది చేసన సమయానికి చట్టరీత్యా నేరం అయితేనే శిక్షించాలి. ఆ నేరానికి చట్టపరంగా ఎంత శిక్ష విధించదగినదో అంతకంటే ఎక్కువ శిక్షను విధించొద్దు. అయితే తక్కువ శిక్షను విధించవచ్చు. దీన్ని 'Doctrine of Beneficial Construction' అంటారు.
- 20(2)- ఏ వ్యక్తినీ ఒకే నేరానికి ఒకసారి కంటే ఎక్కువ సార్లు విచారించి శిక్షించొద్దు.
- 20(3)- ఏ వ్యక్తినీ తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని నిర్బంధం చేయొద్దు.

**వివరణ**

- ఒక వ్యక్తి వర్తమానంలో చేసిన పనిని భవిష్యత్ కాలంలో నేరంగా పరిగణించి శిక్షించొద్దు. క్రిమినల్ చట్టాలు చేసిన రోజు నుంచి లేదా తర్వాత కానీ అమల్లోకి వస్తాయి.
- వెనుకటి తేదీతో అమలు చేయడానికి వీలు లేదు. అంటే క్రిమినల్ చట్టాలు ముందు కాలానికి వర్తిస్తాయి. కానీ గత కాలానికి వర్తించవు. దీన్నే న్యాయ పరిభాషలో ఎక్స్‌పోస్ట్ ఫ్యాక్టో చట్టాలు అంటారు.

**ఉదా:** ప్రభుత్వం ఇంటి పన్నును పెంచుతూ 2015, జనవరి 26న ఒక ఆదేశం జారీ చేస్తే దాన్ని గత సంవత్సరంలో జూలై నుంచి వర్తిస్తుందని పేర్కొనడం సమంజసమే. పౌరులు ఆ రోజు నుంచి పెరిగిన పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

**డబుల్ జపార్డి**

- ద్వంద్వ శిక్షలను న్యాయ పరిభాషలో 'డబుల్ జపార్డి' అంటారు. అంటే ఒక వ్యక్తి చేసిన తప్పునకు ఒక పర్యాయం శిక్ష పడి ఉంటే అదే నేరానికి మరోసారి శిక్ష వేయొద్దు.
- ఈ భావాన్ని లాటిన్ భాషలో 'Nemo Detet Bis Vexari Pro Una Et Eadem Causa' అంటారు. అంటే No one shall be tried or punished twice in regards to the same event or crime అనే లాటిన్ సూత్రం నుంచి తీసుకున్నారు.
- ఈ రక్షణ న్యాయపరమైన ప్రక్రియలకే వర్తిస్తుంది. శాఖాపరమైన, పరిపాలనాపరమైన చర్యలకు వర్తించదు. ఉదా: ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడినట్లు నిరూపితమైతే ఉద్యోగం నుంచి తొలగించడమే కాకుండా జైలు శిక్షతో పాటు అన్యాక్రాంతమైన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేసుకుంటారు. ఇక్కడ తప్పు ఒక్కటే కానీ శిక్షలు రెండు, మూడు ఉండవచ్చు.

**స్వయం సాక్ష్యం చెల్లదు**

- ఏ వ్యక్తినీ తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని బలవంతం చేయొద్దు. దీన్ని న్యాయ భాషలో 'సెల్ఫ్ ఇంక్రిమినేషన్' అంటారు. అయితే ముద్దాయి చేతిగుర్తులు, చేతిరాత, రక్త నమూనాలు, తనకు వ్యతిరేకంగా సాక్ష్యాలుగా తీసుకుంటారు.
- 1978లో నందిని శతపతి vs పి.ఎల్. డానీ కేసులో సుప్రీంకోర్టు బలవంతపు సాక్ష్యం అనే అంశాన్ని విశదీకరించింది. దీని ప్రకారం శారీరకంగా పదేపదే బెదిరించి, హింసించి, మానసిక క్షోభకు గురిచేసి నేరం ఒప్పుకునేటట్లు చేసి సమాచారాన్ని రాబడితే అది బలవంతపు సాక్ష్యం కిందకు వస్తుందని పేర్కొంది. అలాంటి చర్యలు ప్రకరణ 20(3)కు వ్యతిరేకమని పేర్కొంది.
- నేర వైద్య శాస్త్ర పరంగా నిందితుల నుంచి సమాచారం రాబట్టడం కొంత మేరకు చెల్లుబాటు అవుతుంది. ఉదా: సత్యశోధన లేదా లై డిటెక్టర్. నార్కో అనాలిసిస్, మైండ్‌మ్యాపింగ్ (P-300), అయితే కొన్ని రసాయనాలు ఉపయోగించి చేసే నార్కో అనాలిసిస్ అనేది' పూర్తిగా శాస్త్రబద్ధం కాదని రాజ్యాంగ వ్యతిరేకమని, రహస్యాలను కాపాడుకునే హక్కును ఉల్లంఘిస్తుందని సెల్వీ vs కర్ణాటక 2014 కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

**ప్రకరణ-21:** వ్యక్తి స్వేచ్ఛకు, ప్రాణానికి రక్షణ

- ఈ స్వేచ్ఛ అత్యంత ముఖ్యమైనది. భారత పౌరులకే కాకుండా విదేశీయులకు కూడా వర్తిస్తుంది. జీవించే హక్కును, అంతరంగిక స్వేచ్ఛను చట్టం నిర్దేశించిన పద్ధతి ప్రకారంగా తప్ప మరే విధంగానూ హరించడానికి వీల్లేదు. ఈ నిబంధన వ్యక్తి జీవించే స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుంది.
- చట్టం నిర్దేశించిన పద్ధతి అనే భావాన్ని జపాన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. శాసనసభల చట్టాలు నిర్ణీత పద్ధతి ప్రకారం వ్యక్తి స్వేచ్ఛను హరిస్తే పై పద్ధతి చెల్లుబాటవుతుంది.
- ఈ ప్రకరణ కార్యనిర్వాహక అధికారాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా మాత్రమే పొందుపరిచారు. ఇది శాసనసభల చట్టాలకు వ్యతిరేకంగా రక్షణ ఇవ్వదు.

**ప్రత్యేక వివరణ**

- ప్రకరణ 21లో కల్పించిన రక్షణలు కార్యనిర్వాహక చర్యలకు వ్యతిరేకంగా మాత్రమే వర్తిస్తాయి. శాసనపరమైన చర్యలకు వర్తించవు.
- శాసనసభ ఒక ప్రక్రియను నిర్ణయించి, ఆ మేరకు కార్యనిర్వాహక వర్గానికి అధికారం కల్పిస్తే, వారు ఆ ప్రక్రియ ప్రకారం చర్యలు తీసుకుంటే వాటిని న్యాయస్థానంలో ప్రశ్నించడానికి వీలు లేదు.
- అయితే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని మేనకా గాంధీ కేసులో విస్తృతంగా వ్యాఖ్యానించి, శాసన శాఖ చర్యలకు వ్యతిరేకంగా కూడా రక్షణ కల్పించేలా కొన్ని సూత్రాలను నిర్దేశించింది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో...

**ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 140
- **పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్ (2026 బ్యాచ్)
- **విభాగాలు:** జనరల్ డ్యూటీ, టెక్నికల్ (మెకానికల్/ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://joinindiancoastguard.cdac.in

### కానిస్టేబుల్ పోస్టులు....

**బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో స్పోర్ట్స్ కోటాలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 275
- **పోస్టులు:** కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)
- **క్రీడాంశాలు:** ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, కరాటే, వాలీబాల్, షూటింగ్ తదితరాలు
- **అర్హతలు:** పదో తరగతితో పాటు జాతీయ/అంతర్జాతీయ పోటీల్లో సంబంధిత క్రీడాంశాల్లో పాల్గొని ఉండాలి లేదా విజయం సాధించి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 30
- **వెబ్‌సైట్:** https://rectt.bsf.gov.in

### బీఈసీఐఎల్‌లో...

**బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:**13
- **పోస్టులు:** సీనియర్ ప్రోగ్రామర్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, హార్డ్‌వేర్ అసిస్టెంట్, లీగల్ కన్సల్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 17
- **వెబ్‌సైట్:** https://www.becil.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రతిఫలం లేకుండా సేవలు చేసే విధానాన్ని ఏమంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

**తెలంగాణ చరిత్ర**



**1. కింది సంస్థలను సరైన కాలానుక్రమంలో గుర్తించండి.**
ఎ. హిందూ సోషల్ క్లబ్
బి. హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ
సి. దక్కన్ హ్యూమానిటేరియన్ లీగ్
డి. హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్
1) ఎ, సి, డి, బి 2) ఎ, సి, బి, డి
3) సి, ఎ, బి, డి 4) సి, ఎ, డి, బి

**2. కింది వాటిలో తప్పు జతను గుర్తించండి.**
1) భాగ్యరెడ్డి వర్మ - మాలపల్లి
2) ఎల్లాప్రగడ సీతా కుమారి - మంచు కొండల్లో మహిళ
3) సురవరం ప్రతాపరెడ్డి - మొగలాయి కథలు
4) ఇల్లెందుల సరస్వతి దేవి - స్వర్ణకమలం

**3. కింద పేర్కొన్న గ్రంథాలయాలు, అవి ఉన్న ప్రాంతాలను జతపరచండి.**
ఎ. బాల సరస్వతి గ్రంథాలయం 1. కరీంనగర్
బి. ఆంధ్ర భాషా నిలయం 2. హైదరాబాద్
సి. ఉస్మానియా భాషా నిలయం 3. మంథెన
డి. ఉస్మానియా తెలుగు గ్రంథాలయం 4. ఖమ్మం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**4. నిజాం కాలంలోని పట్టణాలు వాటి నూతన పేర్లను జతపరచండి.**
ఎ. పోచంచెర్ల 1. కరీంనగర్
బి. ధారశివ్ 2. నిజామాబాద్
సి. ఇందూరు 3. హుజూర్‌నగర్
డి. ఎలగందల 4. ఉస్మానాబాద్
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**5. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. జీతగాని కుమార్తెను దొర అల్లుడికి కానుకగా ఇచ్చే పద్ధతిని ఆడపాప అంటారు
బి. ప్రతిఫలం లేకుండా సేవలు చేసే విధానాన్ని బగేల అంటారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**6. 7వ నిజాం కాలంలో నిర్మించిన ప్రాజెక్టులు, అవి ఉన్న నదులను జతపరచండి.**
ఎ. ఫతే నగర్ చెరువు 1. గోదావరి నది
బి. ధారశివ 2. మూసీ నది
సి. ఉస్మాన్ సాగర్ ప్రాజెక్ట్, 3. మంజీర నది
డి. అలీ సాగర్ ప్రాజెక్ట్ 4. ఆలేర్ నది
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**7. నిజాం కొలువులో సాలార్ జంగ్ బిరుదుతో సేవలందించిన వారి అసలు పేర్లను జతపరచండి.**
ఎ. మొదటి సాలార్ జంగ్ 1. యూసఫ్ అలీ ఖాన్
బి. రెండో సాలార్ జంగ్ 2. తురబ్ అలీ ఖాన్
సి. మూడో సాలార్ జంగ్ 3. మీర్ లాయక్ అలీ ఖాన్
1) ఎ-2, బి-3, సి-1
2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-1, బి-2, సి-3
4) ఎ-3, బి-2, సి-1

**8. కింది వాటిని జతపరచండి.**
ఎ. అమీన్ 1. సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
బి. కొత్వాల్ 2. పోలీస్ కమిషనర్
సి. మదద్‌గార్ 3. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
డి. మొహతమీమ్ 4. పోలీస్ సూపరింటెండెంట్
1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**9. కింది వాటిని జతపరచండి.**
ఎ. అఫ్జల్ ఉద్దౌలా 1. రోహిల్లా జమిందార్
బి. తుర్రెబాజ్ ఖాన్ 2. హైదరాబాద్ నిజాం
సి. మల్వి అల్లా ఉద్దీన్ 3. హైదరాబాద్ దివాన్
డి. మొదటి సాలార్‌జంగ్ 4. బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుదారులు
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**10. కింది వాటిని జతపరచండి.**
సంస్థానం చివరి పాలకులు
ఎ. ఆత్మకూరు 1. ఆదిలక్ష్మీ దేవి
బి. కొల్లాపూర్ 2. వెంకట జగన్నాథ రావు
సి. నారాయణ పురం 3. భాగ్యలక్ష్మమ్మ
డి. గద్వాల 4. జహరున్నీసా బేగం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**11. కింది తేదీలు, వాటి ప్రాముఖ్యతలను జతపరచండి.**
ఎ. 2000, ఆగస్టు 28 1. తెలంగాణ మంత్రుల రాజీనామాలు
బి. 2003, జూన్ 11 2. బషీర్‌బాగ్ కాల్పులు
సి. 2005, ఆగస్టు 22 3. పోలవరం గర్జన - భద్రాచలం
డి. 2006, ఫిబ్రవరి 12 4. 610 జీవో అమలు కోసం ధర్నా
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**12. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పనతో సంబంధం లేని వ్యకిని గుర్తించండి.**
1) ఆచార్య గంగాధర్
2) బీఎస్ రాములు
3) పసునూరి దయాకర్
4) సుద్దాల అశోక్‌తేజ

**13. ముఖ్యమంత్రులు వారి పాలనా కాలంలో నియమించిన కమిటీలను జతపరచండి.**
ఎ. కాసు బ్రహ్మానందరెడ్డి 1. గిర్‌గ్లానీ కమిటీ
బి. చంద్రబాబు నాయుడు 2. జయభారత్ రెడ్డి కమిటీ
సి. ఎన్టీరామారావు 3. కుమార్ లలిత్ కమిటీ
1) ఎ-2, బి-1, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-1, బి-2, సి-3
4) ఎ-3, బి-1, సి-2

**14. రెడ్డి హాస్టల్లో జరిగిన సదస్సులో తొలిసారి ఆవిష్కరించిన తెలంగాణ మ్యాప్‌ను రూపొందించిన వారిని గుర్తించండి.**
ఎ. సదాలక్ష్మి
బి. ఆదిరాజు వెంకటేశ్వరరావు
సి. మునీర్ జమాల్ డి. పద్మనాభన్
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవారందరూ

**15. 1956లో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో పాల్గొన్న తెలంగాణ నాయకులు, వారి హోదాలను జతపరచండి.**
ఎ. బూర్గుల రామకృష్ణా రావు 1. ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి
బి. జేవీ నర్సింగరావు 2. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు
సి. మర్రిచెన్నారెడ్డి 3. హైదరాబాద్ ముఖ్యమంత్రి
డి. కేవీ రంగారెడ్డి 4. రెవెన్యూ శాఖ మంత్రి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-3, సి-4, డి-1

**16. జతపరచండి.**
కమిటీలు/ కమిషన్లు సంవత్సరాలు
ఎ. జేవీపీ కమిటీ 1. 1948
బి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ 2. 1949
సి. ఎస్ కే థార్ కమిటీ 3. 1953
డి. వాంఛూ కమిటీ 4. 1955
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**17. 1949 హైదరాబాద్ సివిల్ సర్వీస్ రెగ్యులేషన్ చట్టం ప్రకారం కింది వారిలో ఎవరు ముల్కీలుగా గుర్తించబడరు?**
ఎ. హైదరాబాద్ రాష్ట్రంలో పుట్టిన వారందరూ
బి. 15 ఏళ్లుగా స్థానికంగా నివాసం ఉంటూ స్వస్థలాలకు తిరిగి వెళ్లమని అఫిడవిట్ ఇచ్చిన వారు
సి. ముల్కీ మహిళలను వివాహం చేసుకున్న పురుషులు
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

**18. సకల జనుల సమ్మె గురించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
1) కరీంనగర్‌లో జరిగిన సభలో టీజేఏసీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి
2) 2011, సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 24 వరకు 42 రోజులు ఉద్యోగులు సమ్మె చేశారు
3) 2011, సెప్టెంబర్ 24న రైలు రోకో నిర్వహించారు
4) 2011, అక్టోబర్ 1న ఢిల్లీ బాపూఘాట్ వద్ద మౌన ప్రదర్శన

**19. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టాలు అవి జరిగిన తేదీలను జతపరచండి.**
ఎ. సింగరేణి యాత్ర 1. 2013, మార్చి 21
బి. సాగర హారం 2. 2011, నవంబర్ 9
సి. సడక్ బంద్ 3. 2013, జూన్ 14
డి. ఛలో అసెంబ్లీ 4. 2012, సెప్టెంబర్ 30
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**20. తెలంగాణ ఉద్యమంలో ఆత్మహత్య చేసుకున్న వారిని వారు అమరులైన రోజును జతపరచండి.**
ఎ. సిరిపురం యాదయ్య 1. 2009, డిసెంబర్ 3
బి. శ్రీకాంతాచారి 2. 2009, డిసెంబర్ 1
సి. ఇషాన్ రెడ్డి 3. 2010, ఫిబ్రవరి 20
డి. కృష్ణయ్య 4. 2010, జూలై 31
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**21. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక ఘట్టాలను జతపరచండి.**
ఎ. తెలంగాణ ముసాయిదా బిల్లు రూపకల్పన 1. 2013, అక్టోబర్ 3
బి. ఏకే ఆంటోనీ సారథ్యంలో మంత్రుల బృందం ఏర్పాటు 2. 2013, అక్టోబర్ 8
సి. ముసాయిదా బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం 3. 2013, డిసెంబర్ 05
డి. ఏపీ రాష్ట్ర అసెంబ్లీకి ముసాయిదా బిల్లు 4. 2013, డిసెంబర్ 11
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**22. శ్రీకృష్ణ కమిటీ తన నివేదికలోని మొత్తం తొమ్మిది అధ్యాయాల్లో ఏ అధ్యాయాన్ని రహస్యంగా కేంద్రానికి సమర్పించింది.**
1) 9వ అధ్యాయం 2) 8వ అధ్యాయం
3) 6వ అధ్యాయం 4) 7వ అధ్యాయం

**23. సోనియా గాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలను గుర్తించండి.**
ఎ. పది జిల్లాలతో కూడిన తెలంగాణ ఏర్పాటు
బి. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా
సి. ఆంధ్రులు రాజధాని ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సహాయం
డి. రెండు రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**24. కింది అధ్యయన కమిటీలు, వాటి సభ్యులకు సంబంధించి సరైనవి గుర్తించండి.**
ఎ. జీవోఎం 1. దిగ్విజయ్ సింగ్
బి. ఆంటోనీ కమిటీ 2. వీకే దుగ్గల్
సి. శ్రీకృష్ణ కమిటీ 3. రఘువంశ ప్రసాద్ సింగ్
డి. ప్రణబ్ ముఖర్జీ కమిటీ 4. గులాం నబీ ఆజాద్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**25. కింది వాటిని జతపరచండి.**
ఎ. ఓయూ తెలంగాణ విద్యార్థి యుద్ధభేరి 1. 2010, జనవరి 23
బి. నిజాం కాలేజీ తెలంగాణ విద్యార్థి భేరి 2. 2010, ఫిబ్రవరి 7
సి. ఓయూ విద్యార్థి మహాగర్జన 3. 2013, సెప్టెంబర్ 21
డి. కేయూ విద్యార్థుల పొలికేక 4. 2010, జనవరి 3
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.1 | 2.1 | 3.4 | 4.4 | 5.3 |
| 6.1 | 7.1 | 8.3 | 9.4 | 10.1 |
| 11.1 | 12.4 | 13.4 | 14.3 | 15.2 |
| 16.1 | 17.3 | 18.4 | 19.2 | 20.3 |
| 21.1 | 22.2 | 23.1 | 24.2 | 25.2 |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

